క్లుప్తంగా

సంక్షేమాన్ని చూసి ఓటు వేయాలి



ప్రచారంలో పాల్గొన్న కల్పనరెడ్డి

కొమరోలు: రాష్ట్రంలో జరిగిన, వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమాన్ని చూసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తన భర్త కేపీ నాగార్జునరెడ్డిని గెలిపించాలని ఆయన భార్య కల్పనరెడ్డి కోరారు. కొమరోలులోని పలు వీధుల్లో రెండో రోజు సోమవారం కల్పనరెడ్డి, ఆయన సోదరీలు పద్మ, అరుణ ఇంటింటా ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల పుస్తకాన్ని ప్రజలకు అందజేసి ఓట్లు అభ్యర్థించారు. కల్పనరెడ్డి ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ కేపీ నాగార్జునరెడ్డి గిద్దలూరు నియోజకవర్గ సంక్షేమం, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తల బాగోగులు చూడటానికే స్థానికంగానే నివాసం ఉంటున్నారని తెలిపారు. గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాయని, సంక్షేమ పథకాల లబ్ధి పొందిన అందరూ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న నాగార్జునరెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఎంపీపీ కామూరి అమూల్య, ఎంపీటీసీలు కామూరి శ్రీనివాసరెడ్డి, రామలక్ష్మమ్మ, షేక్ మౌలాలీ, సుభానీ, తిరుమలరాజు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు ఎదురు శ్రీనివాసరెడ్డి, చల్లగొలుసుల ప్రసాద్, రామనారాయణరెడ్డి, అలెగ్జాండర్, తిరుమలనాథ్, మోహన్‌రెడ్డి, రమణయ్య, విశ్వరూపం, దివాన్‌బాషా పాల్గొన్నారు.

తాటిపర్తి చంద్రశేఖర్‌ని గెలిపించండి



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సతీమణి భాగ్యసీమ

యర్రగొండపాలెం: వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్‌ను ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి గెలిపించాలని కోరుతూ సోమవారం పట్టణంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి సీఎంను చేసుకుంటేనే పథకాలు గడప ముంగిటకు చేరుతాయని వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తాటిపర్తి సతీమణి భాగ్యసీమ చౌదరి, సోదరుడు తాటిపర్తి సుధాకర్, సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షురాలు వనజ, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, నాయకులు ఎం.కరీముల్లా బేగ్, వై.వెంకటేశ్వరరెడ్డి, పి.రాములు నాయక్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో జోష్



మేమంతా సిద్ధమంటున్న కౌన్సిలర్లు, కార్యకర్తలు

మార్కాపురం: పట్టణంలో సోమవారం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అన్నా రాంబాబు నామినేషన్ సందర్భంగా కౌన్సిలర్ల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, కొత్త కృష్ణ, సిరాజ్, దొడ్డ భాగ్యలక్ష్మి నాగిరెడ్డి, దారివేముల హర్షిత, కరీంబాషా, షెక్షావలి, చిన్న షెక్షా, గుంటక వనజాక్షి, డాక్టర్ కనకదుర్గ, నాగ అరుణ, కశ్శెట్టి నగేష్, చాటకొండ చంద్ర, గౌస్ మొహిద్దీన్, గుంటక వెంకటరెడ్డి, డి.ప్రసాద్ తదితరులు ఆధ్వర్యంలో వార్డుల్లో ర్యాలీలు నిర్వహించి నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు. జై జగన్.. నినాదాలతో పట్టణంలో పండగ వాతావరణం నెలకొంది. అన్నా రాంబాబు నామినేషన్ కార్యక్రమం విజయవంతం కావడంతో కార్యకర్తల్లో, నాయకుల్లో జోష్ ఏర్పడింది. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి స్వచ్ఛందంగా ఎండను సైతం లెక్క చేయకుండా వైఎస్ జగన్‌పై అభిమానంతో ఎమ్మెల్యే రాంబాబు నామినేషన్ ర్యాలీలో పాల్గొన్నారు.

కేపీ ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే అన్నా

జిల్లాలో సీనియర్ వైఎస్సార్ సీపీ నేత మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు ఆశీస్సులు తీసుకున్నారు. మీ సహకారం కావాలని కోరారు.

రేపు గుండు ఎత్తు పందెం

రాచర్ల: మండలంలోని నెమలిగుండ్లరంగనాయకస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా 24వ తేదీ బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు గుండు ఎత్తు పందేలు ఏర్పాటు చేస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి బి.రమేష్ తెలిపారు. ఆసక్తి ఉన్న వారు మధ్యాహ్నం 2 గంటల్లోపు రూ.150 ప్రవేశ రుసుం చెల్లించి గుండు ఎత్తు పందేల్లో పాల్గొనాలని కోరారు. పందెంలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా 10 తులాల వెండి, రెండో బహుమతి 5 తులాల వెండి బహూకరిస్తున్నట్లు తెలిపారు.

మార్కాపురం.. జన ప్రభంజనం!

- జనసందోహం నడుమ వైఎస్సార్ సీపీ నుంచి అన్నా నామినేషన్
- జయహో జగన్.. నినాదాలతో మార్మోగిన మార్కాపురం పట్టణం



అశేషంగా వచ్చిన ప్రజలకు నమస్కరిస్తున్న అన్నా రాంబాబు, పక్కన ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, జంకె వెంకటరెడ్డి, ఉడుముల శ్రీనివాసులురెడ్డి, వెన్న హనుమారెడ్డి

మార్కాపురం: వైఎస్సార్ సీపీ మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే అన్నా రాంబాబు సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి రాహుల్ మీనాకు తన నామినేషన్‌ను దాఖలు చేశారు. సరిగ్గా ఉదయం 10 గంటలకు జవహర్‌నగర్ కాలనీలోని తన నివాసంలో పూజలు చేసిన అనంతరం ఎన్నికల నిబంధనలు పాటిస్తూ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అన్నా మిత్ర మండలి సభ్యులు, మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాల్లోని జగనన్న అభిమానులు జై జగన్.. జై అన్నా.. నినాదాల మధ్య ర్యాలీగా బయల్దేరారు. కాలేజీ రోడ్డు, పాత బస్టాండు, నాయుడుబజారు, అమ్మవారి శాల రోడ్డు, కంభం సెంటరు వరకు ర్యాలీ సాగింది. ర్యాలీలో ఒంగోలు పార్లమెంట్ వైఎస్సార్ సీపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, గిద్దలూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి, ఏపీ పొల్యూషన్ బోర్డు సభ్యుడు వెన్న హనుమారెడ్డి, ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షంషేర్ ఆలీబేగ్, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, పార్టీ పట్టణాధ్యక్షుడు, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ పాల్గొన్నారు. కార్యక్రమంలో సామాజికవేత్త నజీర్ అహ్మద్, ఏఎంసీ డైరెక్టర్లు డాక్టర్ మగ్బుల్‌బాషా, పీఎల్‌పీ యాదవ్, ఎంఎస్‌ఎంఈ కార్పొరేషన్ డైరెక్టర్ భద్రీనాథ్, మార్కాపురం, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి, మండలాల్లోని ఎంపీపీలు బండి లక్ష్మీదేవీ కృష్ణారెడ్డి, భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, మురళీకృష్ణ యాదవ్, జెడ్పీటీసీలు నారు బాపన్‌రెడ్డి, వెన్న ఇందిర హనుమారెడ్డి, అక్కిదాసరి ఏడుకొండలు, పొదిలి పార్టీ పట్టణ అధ్యక్షురాలు నూర్జహాన్, 4 మండలాల వైస్సార్ సీపీ అధ్యక్షులు సత్యనారాయణ యాదవ్, మురారి వెంకటేశ్వర్లు, మోరా శంకర్‌రెడ్డి, హనీమూన్ శ్రీనివాసరెడ్డి, మహిళా నేతలు కంది ప్రమీలారెడ్డి, పి.విజయలక్ష్మి, వైస్ చైర్మన్-2 అంజమ్మ శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ మున్సిపల్ కౌన్సిలర్లు డాక్టర్ కనకదుర్గ, పుష్పలత, బాల చెన్నమ్మ, శ్రీనివాసులు, కొత్త కృష్ణ, దొడ్డ భాగ్యలక్ష్మి, సిరాజ్, బుర్రి ఎల్లమ్మ, దారివేముల హర్షిత, కరీముల్లా, రంగలక్ష్మమ్మ, సలీం, భాను, ప్రసాద్, బుశ్శెట్టి నాగేశ్వరరావు, చాటకొండ చంద్ర, కె.నగేష్‌కుమార్, కరీంబాషా, నాగ అరుణ, నాగూర్‌వలి, షెక్షావలి, దేవకరుణమ్మ, కో ఆప్షన్ సభ్యులు అమీరుల్లాఖాన్, గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు గుంటల సుబ్బారెడ్డి, గొలమారి శ్రీనివాసరెడ్డి, గుంటక వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఆవుల కృష్ణారెడ్డి, భూగర్భగనుల శాఖ డైరెక్టర్ కేవీ రమణారెడ్డి, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, ఆసీఫ్‌ఖాన్, ఉత్తమ్‌కుమార్, దొడ్డ నాగిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రంగారెడ్డి, బట్టగిరి తిరుపతిరెడ్డి, నాగరాజుగౌడ్, జంకె వెంకట నారాయణరెడ్డి, ఎంపీటీసీ వీరయ్య, టౌన్ వైఎస్సార్ సీపీ యూత్ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి బాలకృష్ణారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ షెక్షావలి, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు బాలసుబ్బారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ పానుగంటి మురళి, మాజీ ఎంపీటీసీ ఆవులయ్య, రామిరెడ్డి, దరిమడుగు సర్పంచ్ గౌతమి గోపాల్‌రెడ్డి, ఇడుపూరు సర్పంచ్ మహేశ్వరి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

అన్నా ర్యాలీ సక్సెస్

తర్లుపాడు: మార్కాపురం వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా అన్నా రాంబాబు నామినేషన్ సందర్భంగా సోమవారం నిర్వహించిన ర్యాలీ మార్కాపురం నియోజకవర్గ చరిత్రలో నిలిచిపోయింది. ఉదయం అన్నా రాంబాబు తన స్వగృహంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. వేదపండితులు, ముస్లిం మతపెద్దలు, పాస్టర్లు ఆశీర్వదించారు. భార్య దుర్గాకుమారి, కుమారుడు కృష్ణచైతన్య, కోడలు అనూష, కూతురు సౌజన్యతో పాటు పలువురు పార్టీ ముఖ్యనాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఆయన సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఎన్నికల నిబంధనలు పాటిస్తూ సప్తగిరి లాడ్జి దగ్గర నుంచి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో మార్కాపురం, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాల నుంచి వేల సంఖ్యలో ప్రజలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ర్యాలీకి ముందు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నామినేషన్ల చరిత్రలో అన్నా రాంబాబు నామినేషన్ల ఘట్టం చిరస్థాయిగా నిలిచింది. దోర్నాల సెంటరులో భారీ క్రేన్లు ఏర్పాటు చేసి అన్నా రాంబాబు, కేపీ నాగార్జునరెడ్డి, జంకె వెంకటరెడ్డి, షంషేర్ ఆలీబేగ్, ఉడుముల శ్రీనివాసులరెడ్డి, వెన్న హనుమారెడ్డిలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు గజమాలలు వేశారు. కొనకనమిట్ల మండలం నుంచి ఎంపీపీ మురళీకృష్ణ, జెడ్పీటీసీ ఏడుకొండలు, శంకర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ పెద్ద వెంకటరెడ్డి, తర్లుపాడు మండలం నుంచి ఎంపీపీ భూలక్ష్మి రామ సుబ్బారెడ్డి, పార్టీ అధ్యక్షులు మురారి, సొసైటీ అధ్యక్షుడు రామిరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం శ్రీనివాసరెడ్డి, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. పొదిలి మండలం నుంచి పట్టణ అధ్యక్షుడు నూర్జహాన్, రాష్ట్ర కార్యదర్శి కేవీ రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి జి.చెన్నారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, ఏపీఆర్ గ్రూప్ సంస్థల చైర్మన్ ఆవుల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



ర్యాలీకి వచ్చిన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు



తర్లుపాడులో బైకు ర్యాలీగా మార్కాపురం బయల్దేరిన నాయకులు



డాక్టర్ బూచేపల్లికి బీఫాం అందజేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పక్కన బూచేపల్లి వెంకాయమ్మ

నా తమ్ముడు శివని గెలిపించండి

- ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

దర్శి: తనను, తన తమ్ముడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్ సీపీ రీజనల్ కో ఆర్డినేటర్, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కోరారు. స్థానిక బూచేపల్లి నివాసంలో చెవిరెడ్డి బాస్కర్‌రెడ్డి సోమవారం బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి బీఫాం అందజేశారు. బూచేపల్లిని ఆలింగనం చేసుకుని అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని ఆశీర్వదించారు. బీఫాం అందించిన చెవిరెడ్డిని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి నందినీలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీలోకి వచ్చే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని, పార్టీలో కష్టపడి పనిచేసిన వారందరికీ తగు ప్రాధ్యాన్యం కల్పిస్తామని, అందరూ కలిసి కట్టుగా పని చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని చెవిరెడ్డి కోరారు.

వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి సైనికుల్లా పనిచేయాలని, మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర పంచాయతీ కౌన్సిలర్లతో సోమవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి 99 శాతం హామీలను అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కొనియాడారు. నవరత్నాల ద్వారానే పథకాలను ప్రవేశ పెట్టడమే కాకుండా వాటిని ఐదేళ్ల కాలంలో కుల, మత, పార్టీ తేడాలు చూడకుండా వంద శాతం పథకాలను ప్రజలకు నేరుగా అందించారని, మళ్లీ ప్రజా సంక్షేమ పథకాలు అందాలంటే వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బాయ్య, వైఎస్ చైర్మన్‌లు ఆర్‌డీ రామకృష్ణ, ఖాతా దీపిక, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ మస్తాన్‌వలి, వైఎస్సార్ సీపీ నాయకులు గోన రంజీత్‌కుమార్, ముద్దర్ల శ్రీను, శ్రీకాంత్‌రెడ్డి, బాదం గోపాల్, పరుచూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

మార్కాపురం టౌన్: నాలుగు యుగాల చరిత్ర కలిగిన భూదేవి, శ్రీదేవి సమేత శ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామి వారి ఆదివారం రాత్రి అంకురార్పణ జరగ్గా సోమవారం ఉదయం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. సూర్య వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత (తెల్లవారితే మంగళవారం) స్వామివారి కళ్యాణానికి పాలక మండలి సభ్యులు అన్ని ఏర్పాటు పూర్తి చేశారు. స్వామివారి ఆలయాన్ని గోపురాలను రంగు రంగు విద్యుత్ దీపాలతో అలంకరించారు. కళ్యాణం అనంతరం స్వామి వారు చంద్ర వాహనంపై శ్రీమన్నారాయణమూర్తి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వానున్నారు. కళ్యాణానికి అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్లు చైర్మన్ పెనుగొండ కేశవరావు, ఈఓ శ్రీనివాసరెడ్డి చెప్పారు. పాలకమండలి సభ్యులు, దేవస్థాన అభివృద్ధి కమిటీ సభ్యుల సహకారంతో కళ్యాణోత్సవానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు.

వైఎస్సార్, బీఎస్సార్ ఆశయ సాధన కోసం కృషి



భారీ గజమాల నడుమ బూచేపల్లి కుటుంబ సభ్యులు

- డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

కురిచేడు: ప్రజాసేవలో ఎంత సంతృప్తి కలుగుతుందో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి, దర్శి మాజీ ఎమ్మెల్యే దివంగత బూచేపల్లి సుబ్బారెడ్డిలు నేర్పించారని వైఎస్సార్ సీపీ దర్శి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. మండలంలోని అలవలపాడు, బోదనంపాడు గ్రామాల్లో ఆయన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, నందిని, నరసరావుపేట జీబీఆర్ ఆస్పత్రి వైద్యుడు డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవరెడ్డితో కలిసి సోమవారం మన ఊరు, మన శివన్న కార్యక్రమం నిర్వహించారు. వారికి ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. డాక్టర్ శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్, బీఎస్సార్ ఆశయాల సాధన కోసం జగనన్న, శివన్నలు కృషి చేస్తారన్నారు. ప్రతి క్షణం ప్రజాసేవలో పునీతమవుతామన్నారు. ప్రజాసేవలో ఉండే సంతృప్తి ఎక్కడా లభించలేదని, తన కుటుంబం అంతా ప్రజాసేవకే అంకితమైందని పేర్కొన్నారు. అందరూ ఆదరించి తనకు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని బూచేపల్లి కోరారు.

జననాడి తెలిసిన నాయకుడు శివప్రసాదరెడ్డి

వైద్యుడిగా కేవలం రోగి నాడి మాత్రమే తెలుసుకోగలమని, రోగి నాడితో పాటు జననాడి కూడా తెలుసుకున్న నాయకుడిగా ప్రజాసేవలో డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి పునీతమవుతున్నారని నరసరావుపేట జీబీఆర్ ఆస్పత్రి వైద్యుడు డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ రెడ్డి పేర్కొన్నారు. శివప్రసాదరెడ్డికి మద్దతుగా ఆయన అలవలపాడు, బోధనంపాడు గ్రామాల్లో జరిగిన మన ఊరికి మన శివన్న కార్యక్రమంలో పాల్గొని మద్దతు తెలిపారు. ప్రజల మధ్యలో అను నిత్యం ఉంటూ ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ తన వంతు సహకారం అందించి ఆప్యాయతను పంచుతున్న శివప్రసాదరెడ్డిని మళ్లీ ఎమ్మెల్యేగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు వీరగంధం శాంత, వేమా శివ, వీరగంధం కోటయ్య, పడకల్ల వెంకటేశ్వర్లు, పెద్ద వెంకట సుబ్బయ్య, చిన్న వెంకట సుబ్బయ్య, చిన్నకత్తి శ్రీను, యలమందల కోటయ్య, తరుణ్, రమణయ్య, నారాయణ, వీరగంధం రోశయ్య, వెంకట్రావు, ఆదినారాయణ, వెంకట సుబ్బారావు, వి.సుజాత, మాజీ జెడ్పీటీసీ రావి విజయ, మాజీ సర్పంచ్ ఏలియా, దేవతి గుప్తా, బత్తుల చిన సుబ్బయ్య, వేమా ఇన ఆంజనేయులు(రాజు), పి.వెంకటేశ్వర్లు, సైదులు, ఎం.వెంకటేశ్వర్లు, నర్సింహారావు, వి.బోడెయ్య, బి.బాలసుబ్బయ్య, బి.నాగయ్య, టి.దానియేలు, పి.కాశయ్య, వి.శ్రీను, వై.పుల్లారెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గోపిరెడ్డి పాల్గొన్నారు.

తాటిపర్తి చంద్రశేఖర్ నామినేషన్ దాఖలు



ఆర్వోకు తాటిపర్తి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ కిరణ్‌గౌడ్

యర్రగొండపాలెం: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ నామినేషన్ సోమవారం దాఖలైంది. ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్ ఆధ్వర్యంలో చంద్రశేఖర్ సతీమణి భాగ్యసీమచౌదరి, సోదరుడు సుధాకర్, ఎస్.వెంకటరెడ్డి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. అదేవిధంగా ఇండియన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని బూదాల అజితారావు, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని తేళ్ల హెబ్సీరాణి, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి కోట పిచ్చయ్య, స్వతంత్ర అభ్యర్థులుగా గొట్టిముక్కల సుజాత 2 నామినేషన్లు, తురక రత్నపాల్ తన నామినేషన్ దాఖలు చేశారు.

పొగాకు అత్యధిక ధర రూ.263



టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో సోమవారం జరిగిన వేలంలో పొగాకు అత్యధిక ధర రూ. 263కు వ్యాపారులు కొనుగోలు చేశారు. హై గ్రేడ్ పొగాకును వేలానికి తీసుకురావాలని నిర్వహణాధికారి శ్రీనివాసరావు అన్నారు. గరిష్ట ధర రూ. 263 పలకగా, కనిష్ట ధర రూ. 220, సరాసరి ధర రూ. 234. 11 ధర పలికింది.

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా



రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు



నాయుడుపాలెం కార్యదర్శికి రాజీనామా పత్రాలు అందిస్తున్న వలంటీర్లు

పుల్లలచెరువు: మండలంలోని నాయుడుపాలెం పంచాయతీలో పనిచేస్తున్న ఆరుగురు వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను నాయుడుపాలెం పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. వాటిని ఎంపీడీవోకు అందజేయనున్నట్లు కార్యదర్శి తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు తమ పట్ల అనుచితంగా వ్యవహరించడం వల్లే మనస్తాపం చెంది రాజీనామాలు చేస్తున్నట్లు వలంటీర్లు ఆవేదన వ్యక్తం చేశారు.

వలంటీర్ల రాజీనామా

కురిచేడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు దర్శి నియోజకవర్గంలో డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి విజయం కోసం మేముసైతం సిద్ధం అంటూ వలంటీర్‌లు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈఓఆర్డీ ఆర్‌వీఎస్ ప్రసాదరావుకు కురిచేడు సచివాలయం వలంటీర్లు తమ రాజీనామా పత్రాలు అందజేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనరు షేక్ సైదా పాల్గొన్నారు.

మార్కాపురం టౌన్: పట్టణంలోని 6,7 సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న 9 మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కు సోమవారం అందజేశారు. జగనన్నను ముఖ్యమంత్రిని చేసేందుకు స్వచ్ఛందంగా రాజీనామా చేశామని వారు తెలిపారు.